www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -278 మంగళవారం 13 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

## 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్

**ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం**

**తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత**



హైదరాబాద్,**జనవరి 12, ప్రజావినికిడి**

దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేమిగతా 2లో...



# జలవివాదాలకు రిట్ వద్దు

## తెలంగాణ సర్కారుకు సుప్రీం షాక్

**పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీం తీర్పు**

**తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ విచారణకు అర్హత లేదన్న సుప్రీం**

**పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ ప్రభుత్వం**

**ఢిల్లీ జనవరి 12, ప్రజావినికిడి**

పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సుప్రీం స్పష్టం చేసింది. తెలంగాణ తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టును నల్లమల్ల సాగర్‌తో లింక్ చేయడం వల్ల తెలంగాణకు నష్టమని, గోదావరి నీటి కేటాయింపులు ఉల్లంఘన అవుతున్నాయని కోర్టుకు ఆయన వివరించారు. మిగతా 2లో...



# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

**సమస్యను విశ్లేషిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు**

**నిర్ణీత సమయానికి నింగికెగిరిన పీఎస్ఎల్వీ-- సీ62**

**రెండు దశల పాటు సాఫీగా సాగిన రాకెట్ ప్రయాణం**

**శ్రీహరికోట జనవరి 12, ప్రజావినికిడి**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలమైంది. తొలి రెండు దశల్లో సాఫీగా సాగిన రాకెట్.. మూడో దశలో గతి తప్పింది. ఉదయం 10.18 గంటలకు శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ--సీ62 రాకెట్ నింగికెగిరింది.మిగతా 2లో...

# పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ వినియోగించుకోవచ్చు

**సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష**

**చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు తాను వ్యతిరేకించలేదని వెల్లడి**




అమరావతి, **జనవరి 12, ప్రజావినికిడి**

పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించినప్పుడు తాను ఎప్పుడూ అడ్డు చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఆయన మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదని స్పష్టం చేశారు. ఎగువ నుంచి విడుదల చేసిన నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తరలించి మిగతా 2లో...



2లో.

# కొత్త కార్యాలయానికి ప్రధాని మోదీ

**మారనున్న పీఎంవో చిరునామా**

- రాయ్‌సీనా హిల్స్ వద్ద సిద్ధమైన ప్రధాని కొత్త కార్యాలయం
- 'సేవా తీర్థ్'గా గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఈ నెల 14 తర్వాత పీఎంవో తరలింపు ఉంటుందని అంచనా
- స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి సౌత్ బ్లాక్ నుంచి మారనున్న పీఎంవో
- మ్యూజియంగా మారనున్న ప్రస్తుత నార్త్, సౌత్ బ్లాక్‌లు

# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త

**ప్రభుత్వ ఉద్యోగుల డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు**

**పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తింపు**




**జనవరి 12, ప్రజావినికిడి**

జనవరి నెల వేతనంతో పాటు పెరిగిన డీఏ చెల్లించనున్న ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్తను అందించింది. ప్రభుత్వ ఉద్యోగులకు 3.64 శాతం కరవు భత్యాన్ని (డీఏ) పెంచుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పెరిగిన డీఏ 2024 జులై 1వ తేదీ నుంచి వర్తిస్తుంది. జనవరి నెల జీతంతో పాటు పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుందిమిగతా 2లో...

# పేదల భూములకు రక్షణ కల్పిస్తాం

**భూములు అమ్మి డబ్బులు జమచేసుకునే ఆలోచన లేదు**

**కూకట్‌పల్లిలో రిజిస్ట్రార్ కార్యాలయానికి పొంగులేటి శంకుస్థాపన**




హైదరాబాద్, **జనవరి 12, ప్రజావినికిడి** తమ ప్రభుత్వం పేదల భూములకు రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వాటిని 12 క్లస్టర్‌లుగా విభజించి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు వీటి నిర్మించేందుకు ముందుకురావడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. మిగతా 2లో...

# క్రీడా సంఘాల్లో ఆటగాళ్లకే పెద్దపీట

## భారత క్రీడా రంగంలో భారీ సంస్కరణలు...

- క్రీడా సంఘాల పాలనపై కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీ
- పాలకవర్గాల్లో కనీసం నలుగురు మాజీ క్రీడాకారులకు తప్పనిసరిగా చోటు
- క్రీడాకారుల కోటాలో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పన
- ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా జాతీయ స్పోర్ట్స్ ఎలక్షన్ ప్యానెల్
- ఆరు నెలల్లోగా కొత్త నిబంధనలకు అనుగుణంగా బై-లాస్ మార్చుకోవాలని ఆదేశం



2లో.

# కొత్త కార్యాలయానికి ప్రధాని మోదీ

## మారనున్న పీఎంవో చిరునామా

**'సేవా తీర్థ్'గా గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం**

**ఢిల్లీ జనవరి 12, ప్రజావినికిడి**



భారత ప్రధాని కార్యాలయం (పీఎంవో) చిరునామా త్వరలో మారనుంది. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అత్యాధునిక కార్యాలయ భవన సముదాయంలోకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనవరి 14 తర్వాత, మకర సంక్రాంతి అనంతరం ఆయన కొత్త కార్యాలయంలోకి ప్రవేశించవచ్చని ప్రభుత్వ వర్గాల సమాచారం మేరకు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఢిల్లీలోని సౌత్ బ్లాక్ నుంచే పీఎంవో కార్యకలాపాలు సాగుతుండగా, 78 ఏళ్ల తర్వాత తొలిసారి ఈ కార్యాలయం వేరే చోటుకు మారుతుండటం చారిత్రక ప్రాధాన్యం సంతరించుకుంది.రాయ్‌సీనా హిల్స్‌కు సమీపంలో, దారా షికో రోడ్డులో నిర్మించిన ఈ కొత్త భవన సముదాయానికి 'సేవా తీర్థ అని ప్రభుత్వం నామకరణం చేసింది. ఇందులో మొత్తం మూడు భవనాలు ఉన్నాయి. 'సేవా తీర్థ్-1'ను పీఎంవో కోసం, 'సేవా తీర్థ్-2'ను కేబినెట్ సెక్రటేరియట్ కోసం, 'సేవా తీర్థ్-3'ను జాతీయ భద్రతా మండలి కోసం కేటాయించారు. ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్ గత ఏడాది సెప్టెంబర్‌లోనే కొత్త భవనంలోకి మారింది. ఇప్పుడు పీఎంవో కూడా తరలివెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

(మొదటి పేజి తరువాయి)

18 నిమిషాల ప్రయాణం తర్వాత ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చాలి. అయితే, సాంకేతిక సమస్య వల్ల రాకెట్‌తో సంబంధాలు తెగిపోయాయని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. సమస్యకు గల కారణాలను విశ్లేషిస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.
దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'ఈఓఎస్-ఎన్1' లేదా 'అన్వేష' ఉపగ్రహంతో పాటు భారత్, యూకే, థయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 14 చిన్న ఉపగ్రహాలను కూడా ఈ రాకెట్ మోసుకెళ్లింది. అత్యంత కీలకమైన 'అన్వేష' ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో నిరాశ వ్యక్తమవుతోంది. కాగా, 2025 మే 18న ప్రయోగించిన పీఎస్ఎల్వీ -- సీ61 రాకెట్ ప్రయోగం కూడా ఇదేవిధంగా మూడో దశలోనే విఫలమైంది. ఈ ప్రయోగంలో జరిగిన తప్పొప్పులను నిశితంగా పరిశీలించి, పొరపాట్లను సరిదిద్దుకున్నాక చేపట్టిన తాజా ప్రయోగం కూడా ఫెయిలైంది.

# క్రీడా సంఘాల్లో ఆటగాళ్లకే పెద్దపీట

**ఢిల్లీ జనవరి 12, ప్రజావినికిడి**

భారత క్రీడా రంగ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ క్రీడా సమాఖ్యల (చీఎదీం) పాలకవర్గాల్లో మాజీ క్రీడాకారులకు, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ 'జాతీయ క్రీడా పాలన (జాతీయ క్రీడా సంస్థలు) నిబంధనలు, 2026'ను నోటిఫై చేసింది. జాతీయ క్రీడా పాలన చట్టం, 2025 కింద ఈ కొత్త నియమాలను సోమవారం జారీ చేసినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ నిబంధనల ప్రకారం, ప్రతి జాతీయ క్రీడా సమాఖ్య జనరల్ బాడీలో 'అత్యుత్తమ ప్రతిభావంతులైన క్రీడాకారులు' (సావీం) కోటాలో కనీసం నలుగురికి చోటు కల్పించాలి. వీరిలో 50 శాతం, అంటే ఇద్దరు మహిళలు ఉండటం తప్పనిసరి. అదేవిధంగా, ఎగ్జిక్యూటివ్ కమిటీలోనూ కనీసం నలుగురు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని స్పష్టం చేశారు. క్రీడాకారుల ఎంపిక కోసం వారి విజయాల ఆధారంగా ఒలింపిక్స్ పతక విజేతల నుంచి జాతీయ స్థాయి విజేతల వరకు 10 అంచెల ప్రమాణాలను నిర్దేశించారు. ఈ కోటాలో స్థానం పొందాలంటే క్రీడాకారులకు కనీసం 25 ఏళ్ల వయసు ఉండాలి, వారు క్రీడల నుంచి రిటైర్ అయి కనీసం ఏడాది గడిచి ఉండాలి.క్రీడా సమాఖ్యల ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు 'జాతీయ క్రీడా ఎన్నికల ప్యానెల్లను ఏర్పాటు చేయనున్నారు. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలి జైలు శిక్ష పడిన వారు ఎన్నికల్లో పోటీ చేయడానికి, కమిటీలలో సభ్యులుగా ఉండటానికి అనర్హులుగా ప్రకటించారు.ఈ నిబంధనలు అమల్లోకి వచ్చిన ఆరు నెలల్లోగా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యలు తమ నియమావళి (బై-లాస్) సవరించుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేక పరిస్థితుల్లో ఏదైనా సమాఖ్య దరఖాస్తు చేసుకుంటే, 12 నెలల పాటు నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు.

# పేదల భూములకు రక్షణ కల్పిస్తాం



కూకట్‌పల్లిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. డబ్బే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదని స్పష్టం చేశారు. భూములు అమ్మి ఖజానా నింపే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ అవసరాలకు భూములు తీసుకుంటే డబ్బులతో పాటు వారికి ఇళ్లను నిర్మించి ఇస్తామని మంత్రి పేర్కొన్నారు.
హౌసింగ్ కాలనీల్లో.. 40ఏళ్ల క్రితం వేసిన లేఅవుట్లలో ఖాళీ స్థలాలు బై నంబర్స్ వేసి ఆక్రమిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడలేదని మరికొన్ని చోట్లా వేలం వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం తలుచుకుంటే కాపడకపోవడం అనేది ఉండదని ఆయన అన్నారు. అలాంటి భూములు వేలం వేయకుండా పార్కులు చేసి ప్రభుత్వం రక్షించాలను సూచించారు. పోలీస్ స్టేషన్లు.. భూముల పంచాయతీలు పరిష్కరించే కేంద్రాలుగా మారొద్దని ఆయన కోరారు. 40ఏళ్ల క్రితం పేదలకు ఇచ్చిన స్థలాలను బ్రోకర్లు కబ్జా చేస్తున్నారని ఎంపి ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు పేదలు కొనుక్కున్న భూములకు రక్షణ కల్పించాలని సూచించారు. పేదలు కొన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ ప్రభుత్వం ధనికుల కోసం పనిచేయడం కాదని.. పేదల సమస్యలు పరిష్కరించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త

2023 జులై 1వ తేదీ నుంచి గత ఏడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది.సంక్రాంతి వేళ తెలంగాణ ప్రభుత్వం రైతులకు కూడా శుభవార్తను అందించింది. సన్న వరిధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ నిధులను పౌరసరఫరాల శాఖ విడుదల చేసింది. వానాకాలం సీజన్‌లో సన్నరకం వడ్లు పండించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.
తాజాగా విడుదల చేసిన నిధులతో కలిపి ఈ సీజన్‌లో ప్రభుత్వం మొత్తం రూ.1,429 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. రైతులు ధాన్యం విక్రయించిన తర్వాత వారి వివరాలను నమోదు చేసుకుని, మద్దతు ధరతో పాటు బోనస్ మొత్తాన్ని నేరుగా వారి ఖాతాలో జమ చేస్తున్నారు.

# జలవివాదాలకు రిట్ వద్దు

(మొదటి పేజి తరువాయి)

వాదనలు విన్న సుప్రీంకోర్టు... ఈ పిటిషన్ ను కొనసాగించలేమని, ఈ కేసుతో కర్ణాటక, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలు కూడా ముడిపడి ఉన్నాయని వ్యాఖ్యానించింది. అందుకే, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు (మీడియేషన్ లేదా సివిల్ సూట్) ద్వారా పరిష్కారం కోరవచ్చని సూచించింది. దీంతో, తమ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని సుప్రీంకోర్టుకు సింఘ్వీ తెలిపారు. సివిల్ సూట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు.

## కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

పోలవరం - నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో



తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ వినియోగించుకోవచ్చు

(మొదటి పేజి తరువాయి)

వాడుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకోవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను తాము నిలబెట్టామని, వారిలో విశ్వాసాన్ని కల్పించామని ఆయన అన్నారు. 2025 సంవత్సరం మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామని అన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా మరింత కష్టించి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమలు చేసిన పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన వివరాలను ఆయన పేర్కొన్నారు.రాజధాని అమరావతిని గతంలో శ్మశానం, ఎడారి అని హేళన చేశారని, కానీ ఇప్పుడు అది ఒక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని ఆయన అన్నారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని, అది పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడలేదని అన్నారు.త్వరలో భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖ స్టీల్?అబశ్రీశ్రీ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం సహకారంతో కాపాడుకున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని స్పష్టం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయని అన్నారు. పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందని అన్నారు.

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలిపోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ÷నాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

## సిఎం రేవంత్‌తో జార్ఖండ్ మంత్రి భేటీ

అమరావతి,జనవరి 12:: సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జార్ఖండ్ ఆరోగ్యశాఖ మంత్రి డా. ఇర్ఫాన్ అన్సారీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిఎం ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. తెలంగాణలో అమలువుతున్న అభివృద్ధి పనులపై వివరించారు.

-----------

## హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్-2026 పోస్టర్ విడుదల



అంతర్జాతీయ హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్- 2026 పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

---------------

## స్వామి వివేకానందకు సిఎం చంద్రబాబు నివాళి

అమరావతి,జనవరి 12:: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళి అర్పించారు. క్యాంపు కార్యాలయంలో వివేకానంద చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. యువతకు స్వామి ప్రేరణ అన్నారు.






# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 13 జనవరి 2026

# ప్రైవేట్ వ్యక్తులతో వసూల్ దందా.?

**సరూర్ నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో ప్రైవేటు వ్యక్తుల హల్చల్..**

**ఏసిపి,సెక్షన్ ఆఫీసర్ కనుసైగల్లో వ్యవహారం..**

**ఉన్నత అధికారుల మౌనం వెనుక మామూళ్లే కారణమా.?**

**ప్రజల ఫిర్యాదులు చేసిన స్పందించని జోనల్ కమిషనర్లు..**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
అక్రమ నిర్మాణాలు ఒక సామాజిక సమస్య
నేటి వేగవంతమైన అభివృద్ధి చెందుతున్న నగరాలలో అక్రమ నిర్మాణాలు ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా, పట్టణ ప్రణాళిక నిబంధనలను అతిక్రమించి నిర్మించబడిన కట్టడాలను కట్టడి చేయడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. అధికారుల అవినీతి తో గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో విస్తృతంగా కనిపిస్తున్నాయి.

అక్రమ నిర్మాణాలు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా భూమి విలువలు పెరగడం, నివాస అవసరాలు అధికమవడం, చట్టాలపై అవగాహన లేకపోవడం, కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారహిత్యం, డబ్బు పై వ్యామోహం, అవినీతి వంటి అంశాలు ప్రధాన కారణాలు. కొందరు సొంత లాభాల కోసం రోడ్లు, కాలువలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి భవనాలు నిర్మిస్తుంటే అధికారులు లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి.

ఈ అక్రమ నిర్మాణాల వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతిని వర్షాకాలంలో వరదలు రావడం, ట్రాఫిక్ సమస్యలు పెరగడం, విద్యుత్, నీటి సరఫరాలో అంతరాయాలు కలగడం వంటి సమస్యలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తీవ్రంగా ఏర్పడుతున్నాయి.



ప్రైవేటు వ్యక్తులతో వసూల్ దందా.?

సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ నందు ప్రైవేటు వ్యక్తులతో వసూల్ దందా చేయిస్తున్నారని టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ఏసీపీ లపై అనేక ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు వసూల్ దందాను డిప్యూటీ కమిషనర్లు కూడా ప్రోత్సహిస్తున్నారని ఎవరి వాటాలు వారికి రావడంతో అక్రమ నిర్మాణాలు ఇష్టారాజ్యంగా వెలుస్తున్నాయి. ఏసీబీ అధికారులకు మీడియాకు దొరకకుండా ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకొని వస్తువులు చేస్తున్నారు అంటే ఎంత భారీ స్థాయిలో అక్రమాలను టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహిస్తున్నారో జిహెచ్ఎంసి కమిషనర్కే తెలియాలి. దాదాపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న అన్ని సర్కిల్లో టౌన్ ప్లానింగ్ విభాగమునందు ప్రైవేటు భక్తులతో నోటీసులు జారీ చేయించడం అక్రమ నిర్మాణాలను గుర్తించి నిర్మాణదారులను భయాందోళనకు గురి చేయడం డబ్బులు వసూలు చేయడం వీళ్ళ పనిగా పెట్టుకున్నారు.ఇదే అదనుగా వసూలు రాయిల్లు ఎవరి మాట లెక్కచేయడం లేదు ఎందుకంటే అధికారులు బినామీగా ఏర్పాటు చేసుకున్న వ్యక్తులు కావడంతో కొన్ని సంవత్సరాలుగా పాతుకుపోయారు పత్రికలో కథనాలు వచ్చిన వీళ్ళని తొలగించడంలో ఉన్నత అధికారులు కూడా మౌనం వహించడం పలు అనుమానాలకు కారణమవుతుంది. ఇప్పటికైన జోనల్ కమిషనర్లు సర్కిల్ లలో ప్రైవేటు వ్యక్తులతో వసూలు దందా చేయిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటారో.? లేదో.?

### భద్రత ప్రమాణాలు లేకుండా జోరుగా అక్రమ నిర్మాణాలు..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఆరు అంతస్తుల వరకు అక్రమ అపార్ట్మెంట్లు కట్టి అమ్ముకుంటున్నారు వీటికి కూడా ఎస్ ఆర్ ఓ లు రిజిస్ట్రేషన్లు చేయడం విద్యుత్ శాఖ అధికారులు మీటర్లు ఇవ్వడం జలమండలి అధికారులు తాగునీరు డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వడం చూస్తుంటే ఈ అక్రమ నిర్మాణాల మాఫియా గా మారి అధికారులకు డబ్బు దాహం చూపించి ప్రభుత్వ నియమ నిబంధనలు బుట్ట దాఖలు చేస్తున్నారు. అంతేకాకుండా,భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల భవనాలు కూలిపోవడం వంటి ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి.

అక్రమ నిర్మాణాలు పర్యావరణంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. చెరువులు,వాగులు, పచ్చని ప్రాంతాలు ఆక్రమించబడటం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి.దీని ఫలితంగా భవిష్యత్తులో నీటి కొరత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

ఈ సమస్యను నివారించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణాలపై సకాలంలో దాడులు చేయడం, కూల్చివేతలు నిర్వహించడం, చట్టాలను కఠినంగా అమలు చేయడం అవసరం. అలాగే ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం కూడా ఎంతో ముఖ్యము. కోర్టులను తప్పుదోవ పట్టించి స్టేలు తీసుకువస్తున్నారు. వాటిని తొలగించడంలో మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకొని తొలగించకుండా మౌనంగా ఉండిపోతున్నారు. ప్రజలు కూడా తమ స్వలాభాన్ని పక్కన పెట్టి,సమాజ హితం కోసం నిబంధనలు పాటించాలి.

## ఇండియన్ పుష్అప్స్ తో ప్రపంచ చరిత్ర సృష్టించిన లంక అశ్వని కుమార్ పాత్రుడు

**భారత్ వరల్డ్ రికార్డులో చోటు కల్పించిన లయన్ కె.వి. రమణారావు**




**ప్రజావినికిడి, (హైదరాబాద్):**జ్యోతి రంజన్ నెస్ట్,డాలర్ హిల్స్,మణికొండ హైదరాబాద్ లో అత్యధిక 1666 ఇండియన్ పుష్ అప్స్ నిర్విరామంగా (నాన్ స్టాప్) కేవలం 85.30 నిమిషాల్లో చేసి భారత్ వరల్డ్ రికార్డ్స్ లో లంక అశ్వని కుమార్ పాత్రుడు చోటు సంపాదించాడని భారత్ వరల్డ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి. రమణారావు తెలిపారు.ప్రపంచ రికార్డు నమోదు పత్రాన్ని,మెడల్, మెమెంటోను లంక అశ్వని కుమార్ పాత్రుడుకి అతిథులు ప్రముఖ నిర్మాత బెక్కెం వేణుగోపాల్,ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, పి.ఆర్ఓ ధీరజ అప్పాజీ ల సమక్షంలో సంస్థ నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి.రమణారావు అందజేశారు.జ్యోతి రంజన్ నెస్ట్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆర్కిటెక్ట్ శ్రీ రామ్ నందా,దర్శకుడు, నిర్మాత ప్రణవ స్వరూప్ లు అతిథులుగా విచ్చేశారు.నల్లు ఉమా జ్యోతి సహకారం అందించారు.

## అగర్వాల్ సమాజ్ అభిభావకుల మిలన్ సదస్సు




**ప్రజావినికిడి, (హైదరాబాద్):** అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణ మ్యారేజ్ డేటా కమిటీ సమాజంలో ఉన్న వివాహయోగ్య యువకులు, యువతుల బయోడేటాలను సేకరించాలనే ఉద్దేశంతో అభిభావకుల మిలన్ సదస్సు నిర్వహించింది.ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది అభిభావకులు పాల్గొన్నారు.దాదాపు 100 కొత్త బయోడేటాలు కమిటీకి అందాయి.అలాగే పాత బయోడేటాలను కూడా తాజాకరించారు.ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ మాజీ అధ్యక్షులు మణీష్ అగర్వాల్,అధ్యక్షులు అనిరుధ్ గుప్తా,ఉపాధ్యక్షులు రూపేశ్ అగర్వాల్,మానద మంత్రి వికాస్ కేశాన్, అచల్ గుప్తా లను సత్కరించారు.మాజీ అధ్యక్షులు మణీష్ అగర్వాల్ మాట్లాడుతూ సమాజంలో మ్యారేజ్ డేటా కమిటీ, బయోడేటాల ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి ఒక్కరూ తమ వివాహయోగ్య పిల్లల బయోడేటాలను సమాజంతో పంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ కమిటీకి అభినందనలు తెలిపారు.వచ్చే సారి మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అధ్యక్షులు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజంతో అనుసంధానమై ఉండాలని చెప్పారు.

## ప్రభుత్వం ఉద్యోగుల డీఏ పెంపుపై హర్షం వ్యక్తం చేసిన టీఎన్జీవో

**ప్రజావినికిడి, (నాంపల్లి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కరువు భత్యాన్ని (డీఏ) 30.03 శాతం నుండి 33.67 శాతానికి పెంచడంపై తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల (టీఎన్జీవో) కేంద్ర సంఘం, హైదరాబాద్ జిల్లా యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మార్వం జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా డీఏ పెంపును ప్రకటించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ పెంపు ఉద్యోగుల ఆర్థిక భద్రతకు ఎంతో దోహదపడుతుందని, ప్రభుత్వంతో నిరంతరం జరిపిన చర్చల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని, రాబోయే రోజుల్లో కూడా ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం అలుపెరగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) మాట్లాడుతూ త్వరలో ముఖ్యమంత్రి తో జరగబోయే అధికారిక సమావేశంలో ఉద్యోగుల ఇతర గ్రీవెన్స్లు,పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ధీమా వ్యక్తం చేశారు.టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్,జిల్లా కార్యదర్శి డీఏ పెంపు పట్ల తమ సంతోషాన్ని ప్రకటిస్తూ క్షేత్రస్థాయిలో ఉద్యోగులందరికీ ఇది ఎంతో ఊరటనిచ్చే విషయమని కొనియాడారు.




## కోనసీమలో సంక్రాంతి సంబరాలు

**రసవత్తరంగా పడవ పోటీలు**

కోనసీమ **జనవరి 12, ప్రజావినికిడి**
సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. కోనసీమ జిల్లాలో పడవ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం కాలవరేవు తాడిపూడి వంతెన వద్ద ఆత్రేయపురం ఉత్సవం పేరుతో రెండవ రోజు పడవ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు ప్రారంభమైన పడవ పోటీలను ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 22 జట్లు పాల్గొన్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ బోటు ఫెస్టివల్ ను చూసేందుకు ఇతర రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి కూడా చూసేందుకు తరలివచ్చారు. ఇకపోతే గుంటూరు నగరంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పోటీలు నిర్వహించారు. మాజీ మంత్రి రోజా పాల్గొన్నారు. మహిళల ముగ్గుల పోటీల్లో మొదటి విజేతకు రూ.లక్ష, రెండో విజేతకు రూ.50 వేల చొప్పున బహుమతులు అందించారు. అనంతరం కోడిపందేలు నిర్వహించగా.. రాంబాబు, రోజా కోడి పుంజులను బరిలోకి వదిలారు. తాను ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నానని, గతంలో సత్తెనపల్లిలోనూ ఈ పోటీలు జరిగినట్లు అంబటి రాంబాబు తెలిపారు. రాష్ట్రంలో రాంబాబు అంటే సంక్రాంతి.. సంక్రాంతి అంటే రాంబాబు అంటూ అంబటికి రోజా కితాబిచ్చారు.



# హ్యాపీ బర్త్ డే మొదళ్లగూడ శేఖర్ రెడ్డి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- జన్మదినం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే**

**శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ జర్నలిస్టు కెపి**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొదళ్లగూడ శేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం సీనియర్ నాయకుడు శేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన గృహానికి రప్పించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు. ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని జీవితంలో మంచి అభివృద్ధి సాధించాలని అన్ని విధాల శుభం చేకూరాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యేకు స్వీట్ తినిపించారు. అదేవిధంగా శేఖర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని స్థానిక సీనియర్ జర్నలిస్టు కెపి తన స్వగృహంలో శేఖర్ రెడ్డికి సన్మానించారు. అన్ని విధాల అభ్యున్నతి సాధించాలని ఆశీర్వదించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# లేవండి.. మేల్కొండి.. గమ్యం చేరేవరకూ ఆగకండి..

**యువ నాయకుడు ఆకుల ప్రదీప్ -12వ వార్డు వివేకానంద కాలనీలో ఘనంగా వివేకానంద జయంతి**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
'లేవండి..మేల్కొండి.. గమ్యం చేరేవరకూ ఆగకండి.. ప్రపంచంలోని యువతకు స్వామి వివేకానంద ఇచ్చిన మహోన్నతమైన సందేశం ఇదనీ షాద్ నగర్ యువ నాయకుడు ఆకుల ప్రదీప్ తెలిపారు. స్వామి వివేకానందు జయంతి సందర్భంగా పట్టణంలోని 12వ వార్డు పరిధిలో గల వివేకానంద కాలనీలో గౌరవ అధ్యక్షుడు తాళ్లపల్లి గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక రకాల వైఫల్యాలు, వైకల్యాల నడుమ బందీ అయిన జీవితాన్ని సమున్నతమైన లక్ష్యం, ఆశయం దిశగా ముందుకు నడిపించేందుకు యువతకు ఆయన ఒకే ఒక ఆయుధాన్ని అందజేశాడనీ అదే ధైర్యం..సాహసం.. నిస్వార్థంగా.. నిర్భయంగా జీవించడం. భయపడకుండా బతకడమే దైవత్వమని చెప్పారు. తమను తాము తెలుసుకోవడం ద్వారా మాత్రమే ఆ దైవత్వాన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుందనీ 'గొర్రెల గుంపులో పెరిగితే సింహమైనా సరే తన సహజ లక్షణమైన ధీరత్వాన్ని కోల్పోతుందనీ పిరికితనంతో బతుకుతుందనీ తమ నిజస్వరూపాన్ని మరిచిపోతే యువత కూడా అలాగే భీరువులా బతకాల్సి వస్తుంది.'అని వివేకానంద చెప్పిన మాటలను నేడు ఆయన జయంతి సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల ప్రదీప్,కురవగడ్డ రవి, తాలపల్లి రామాంజనేయులు, మేడిగ దామోదర్, గంద్రతి రవి,నక్కల మల్లేష్,కొక్కు అంజయ్య, కేశవులు,పెంటయ్య రామాంజనేయులు,మహేష్,నరేశ్ వీరాంజనేయులు, నరేష్,శ్రవణ్,రవితేజ, నవీన్,తదితరులు పాల్గొన్నారు.





ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## నాగోల్ ఎస్వీ హైట్స్ అపార్ట్‌మెంట్స్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం





**ప్రజావినికిడి,(నాగోల్):**నాగోల్‌లోని ఎస్వీ హైట్స్ అపార్ట్‌మెంట్స్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరం ద్వారా సుమారు 90 ఫ్లాట్లకు చెందిన 220 మంది నివాసితులు వైద్య సేవలను పొందారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహక బృందాన్ని అభినందించారు.ఈ శిబిరంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులు:డా.వి.ఎస్.ధనశ్రీ నాయుడుగైనకాలజిస్ట్, సైకాలజిస్ట్ ఢ ఫిజియాలజిస్ట్‌డా.వెంకట్ నౌముల సీనియర్ సైకాలజిస్ట్ ఢ అసోసియేట్ ప్రొఫెసర్, ఉపాధ్యక్షులుతెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్‌శ్రీమతి విదేహి దలాల్ సైకాలజిస్ట్‌డా.మార్కండేయులు సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్‌డా.అన్వేష్ ఫ్యామిలీ ఫిజీషియన్‌డా.అక్షిత తుమ్మ ఎంబిబిఎస్ ఎఫ్ జి ఓ (గైనకాలజిస్ట్)డా. ప్రసన్న నేత్ర వైద్య నిపుణులుఅవగాహన కార్యక్రమంలో భాగంగా:డా.మార్కండేయులు రక్తదానం అలాగే పచ్చని పర్యావరణంపై ప్రసంగించారు.డా.ధనశ్రీ నాయుడు మానసిక శ్రేయస్సుపై మాట్లాడారు.
డా.వెంకట్ నౌముల గారు మానసిక ఆరోగ్యం అదేవిధంగా కౌన్సెలింగ్ అవగాహనపై వివరించారు.
డా.ప్రసన్న కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరం సమాజ ఆరోగ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు.

## సైబర్ నేరాలు,డ్రంక్& డ్రైవ్ కేసులు పెరిగాయి

### తెలంగాణ జైళ్ల శాఖ నివేదిక




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ విడుదల చేసిన 2025 వార్షిక నివేదిక ప్రకారం,రాష్ట్ర జైళ్లలో ఖైదీల అడ్మిషన్లు గణనీయంగా పెరిగాయి.2024లో 38,079గా ఉన్న అడ్మిషన్లు 2025లో 42,566కు చేరి 11.8 శాతం వృద్ధి నమోదైంది.అన్ని నేరాల కేటగిరీల్లో పెరుగుదల కనిపించినప్పటికీ, సైబర్ నేరాలు (135.6%) అలాగే మద్యం మత్తులో వాహనాలు నడపడం కేసులు (152%) అత్యధికంగా పెరిగాయి.హత్య,పి ఓ సిఎస్ ఓ.ఎన్ డి పి ఎస్ లసంఖ్యలోనూ గణనీయమైన వృద్ధి నమోదైంది.
2025లో జైళ్లలో ఉన్నవారిలో ఎక్కువ మంది అండర్‌ట్రయల్ ఖైదీలే.కోర్టు హాజరులో వీడియో కాన్ఫరెన్స్ వినియోగం పెరిగి,69 శాతం కేసులు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించారు. జైల్ అదాలత్‌లు, లీగల్ ఎయిడ్ ద్వారా వందల మంది ఖైదీలు విడుదలయ్యారు.ఖైదీల పునరావాసం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ జైళ్ల శాఖ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అధికారులు తెలిపారు.

## ఆరోగ్యమిత్ర కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
ఇటీవల ఆర్థిక ఇబ్బందులు, చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారి ప్రతినెల సక్రమంగా జీతాలు రాక అతి తక్కువ వేతనంతో కుటుంబాన్ని పోషించలేక ఆరోగ్యమిత్ర ఉద్యోగస్తులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆరోగ్యమిత్ర రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య ఆవేదన వ్యక్తం చేశారు.నేడు ఆత్మహత్య చేసుకున్న హన్మకొండ జిల్లా మేడికవర్ హాస్పిటల్ ఆరోగ్యమిత్ర శ్రీనివాస్ కుటుంబాన్ని అలాగే వారం రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా జోగిపేట ఆరోగ్య మిత్రాగ పనిచేస్తున్న రవీందర్ ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. 2007 నుండి ఆరోగ్యశ్రీ ట్రస్టులో ఆరోగ్య మిత్రగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే వారి కుటుంబాలను ఆదుకొని న్యాయం చేయాలని కోరారు. ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి రాష్ట్ర యూనియన్ నుండి 10 వేల రూపాయలు, హనుమంకొండ ఆరోగ్యమిత్రాలు 20 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్,ఉపాధ్యక్షులు సుమన్,రాష్ట్ర కమిటీ సభ్యులు రవీందర్, హైదరాబాద్ అధ్యక్షులు రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రత్నం, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజుతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు,ఆరోగ్య మిత్రాలు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత




**ప్రజావినికిడి,(వాజేడు):జనవరి 12,**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద ఆదివాసీలకు దుప్ప ట్లు,దుస్తులను అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లా కలెక్టర్,జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు టి ఎస్ దివాకర ఆదేశాలు,అభయ ఫౌండేషన్ సహకారం తో వాజేడు మండలం లోని చెరుకూరు పంచాయతీ లోని మారుమూల గిరిజన గ్రామం ములకనపల్లి గ్రామం లోనీ సుమారు 20 కుటుంబాలకు దుప్పట్లు, దుస్తులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా వాజేడు ఎస్సై జక్కుల సతీష్, చెరుకూరు సర్పంచ్ వాసం రాజబాబు, జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ పసుపులేటి సతీష్ లు ఆదివాసి నీరు పేదలకు దుప్పట్లు,దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు మారుమూల మండలమైన వాజేడులో నీ ములకనపల్లి గ్రామం లోని నిరుపేద ఆదివాసులకు దుస్తులు దుప్పట్లు అందజేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు.రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించటం గొప్ప విషయమని వాజేడు లో మరిన్ని మారుమూల ప్రాంతాలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు.20 కుటుంబాలకు పంపించిన
6 కుర్తాలు,44 పిన్నోస్ ,44 బ్లౌజ్ లు,16 బ్లాంకెట్స్,44 నెక్కర్స్,6 పైజామాలు,26 ట్రవుసెస్,66 షర్ట్స్ తదితర రకాల దుస్తులను పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో పేరూరు పిహెచ్సి హెల్త్ అసిస్టెంట్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీప్లెక్స్ కమ్యూనిటీ హాల్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న టీచర్స్ కాలనీలో గల మిరామమాత సేవలాల్ మహారాజ్ గుడి ప్రాంగణంలో కోటి యాభై లక్షల నిధులతో ఎస్టి మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ భవన భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, గతంలో గిరిజనుల యొక్క ఆకాంక్ష మేరకు షాద్ నగర్ పట్టణంలో గిరిజన ఆరాధ్య దైవమైన సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ మిరామ మాత ఆలయం కోసం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్థలాన్ని కేటాయించడం జరిగింది. తదనంతరం అట్టి స్థలంలో అనేకసార్లు గత ప్రభుత్వం ఎమ్మెల్యే అలాగే నాయకులు సభ సమావేశాలు ఏర్పాటు చేసుకొని దుంపుడు ఉపన్యాసాలతో గిరిజనులకు గుడి అభివృద్ధి అదేవిధంగా కమ్యూనిటీ హాల్ విషయంలో హామీలు ఇచ్చిగొప్ప గొప్ప మాటలు చెప్పిన నాయకులు తట్టెడు మట్టి తీసినటువంటి సందర్భం కనబడలేదు.
కానీ నాడు గిరిజనుల ఆకాంక్షమేరకు ఇచ్చిన స్థలంలోనే దాతల సహకారంతో అదేవిధంగానాయకుల సహకారంతో అభివృద్ధి సాగుతున్న గుడి అదేవిధంగా



గిరిజనుల యొక్క శుభకార్యాలకు ఒక వేదిక నివ్వాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం ఆ యొక్క స్థలంలో కోటి 50 లక్షల రూపాయలతో ఎస్టీ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే చేతల ప్రభుత్వం చిత్తశుద్ధి గల ప్రభుత్వమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గిరిజన అభివృద్ధి పట్ల పూర్తి బాధ్యతతో చిత్తశుద్ధితో ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చబోతుందని చెప్పేసి తెలియజేశారు. గిరిజనులు అంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి సాధించాలని మాటలు చెప్పే నాయకుల నుండి అప్రమత్తంగా ఉండాలని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన



నాయకులంతా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గిరిజన జాతి పట్ల ఉన్నటువంటి చిత్తశుద్ధితో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో గిరిజలంతా ఏకదాటి పైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అండదండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వం,బాల్ రాజ్,మాజీ కౌన్సిలర్ శ్రీశైలం,మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి,మంగులాల్,ఎడి రాంసింగ్,జివిఎస్ శ్రీను నాయక్,డి.రాజు నాయక్,నెహ్రూ నాయక్ సోమ్లా నాయక్,గోపి నాయక్ లక్ష్మణ్,వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో మాయావతి జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు

### బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జనవరి 15న భారీ సమావేశం

ప్రజావినికిడి,(షాద్ నగర్):
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 70 వ పుట్టినరోజును పురస్కరించుకొని ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ బిఎస్పి రాష్ట్ర శాఖ నిర్ణయించిందని వెల్లడించారు తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ సోమవారం షాద్నగర్ పట్టణంలోని సాయి రాజా కన్వెన్షన్ హాల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఈ సమావేశాలు జరుగుతాయని అన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కలుపుకొని ఆరు జోన్లుగా విభజించడం జరుగుతుందని అందులో ఉమ్మడి మహబూబ్నగర్ రంగారెడ్డి జిల్లా ను ఒక జోన్ గా ఉమ్మడి నల్గొండ మరియు హైదరాబాద్ జిల్లాలను కలుపుకొని



రెండవ జోన్ గా ఖమ్మం మరియు వరంగల్ జిల్లాలను కలుపుకొని మూడవ జోనుగా కరీంనగర్ సిద్దిపేట జిల్లాలను కలుపుకొని నాలుగవ జోనుగా నిజామాబాద్ మరియు మెదక్ జిల్లాలో కలుపుకొని ఐదవ జోనుగా అదిలాబాద్ జిల్లా కలుపుకొని ఆరవ జోన్ గా విభజించడం జరిగిందని ముందుగా ఉమ్మడి మహబూబ్నగర్ రంగారెడ్డి జిల్లాలలో జనవరి 15 2026 న షాద్నగర్ పట్టణంలో భారీ సమావేశం ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి తరపున బీఎస్పీ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ అత్తార్ సింగ్ పాల్గొంటారని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి రెండు జిల్లాలలో కలుపుకొని భారీ ఎత్తున బిఎస్పి పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా జోనల్ కోఆర్డినేటర్ అంతటి నాగయ్య, నాగర్ కర్నూలు జిల్లా జోనల్ కోఆర్డినేటర్ బండి పృథ్వీరాజ్, నారాయణపేట జిల్లా జోనల్ కోఆర్డినేటర్ జుట్ల నరేందర్,నాగర్ కర్నూల్ జోనల్ ఇంచార్జ్ మిద్దె శివ ప్రసాద్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దొడ్డి శ్రీనివాస్,బోనసి రామచందర్,శ్రీ కళ్యాణ్,సయ్యద్ అన్వర్,గుల్ల శ్రీనివాసు ముదిరాజ్,బాలయ్య, శ్రీనివాస్ మరియు బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**ఎల్బీనగర్, జనవరి 12 (ప్రజా వినికిడి)**
యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు. హైందవ ధర్మమే సనాతనం నిత్య నూతనం అని ప్రపంచానికి చాటిన సాహసి తనువంతా దేశభక్తిని, మనసంతా ఆధ్యాత్మిక శక్తిని నింపుకున్న శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

**విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మనుమయ సంఘం కర్మాన్ఘాట్, చంపాపేట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

అలాగే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మనుమయ సంఘం కర్మాన్ఘాట్, చంపాపేట్ కమ్మరి వడ్రంగి చేతివృత్తుల సేవా సంస్థ వారు ఈరోజు నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రధానకార్యదర్శి : చెన్నోజు వెంకటేష్







చారి,ఉపాధ్యక్షులు టి. వీరాచారి, ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. క్యాలెండర్ ను ఆవిష్కరించడానికి విచ్చేసినటువంటి గౌరవ అధ్యక్షులు: మండలోజు సత్యనారాయణ చారి, అందోజు దయానందాచారి, కాసోజు బాలీశ్వరా చారి. విశిష్ట అతిధులు: రంగారెడ్డి జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం వర్కింగ్ అధ్యక్షులు: నాగోజు రామాచారి. ఎల్బీ నగర్ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు: ఆందోజు శ్రీనివాసచారి.మహేశ్వరం మనుమయ సంఘం అధ్యక్షులు: ప్రభాకర్ చారి,వల్లోజు బ్రహ్మచారి సలహాదారులు: మండలోజు యాదగిరి చారి,సేగోజు రామచంద్రం చారి, మరియు కమిటీ సభ్యులు:వడ్ల చంద్రమౌళి చారి,
సాయి చారి, మురళీకృష్ణ చారి, శ్రీకాంత్ చారి,పవన్ చారి,నితిన్ చారి, వెంకటేష్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# వైద్యానికి సులువైన ధరలో జనరిక్ ఔషధాలు

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జీవన్ ధార మెడికల్ షాపు ప్రారంభోత్సవం

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
వైద్య ఖర్చులు తడిసి మోపెడు అవుతున్న తరుణంలో పేద మధ్య తరగతి సామాన్య కుటుంబాలకు చికిత్స ఖర్చులు తలకు మించిన భారంగా మారుతున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో జనరిక్ ఔషధాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.





సోమవారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వాహకులు జ్ఞాన ప్రసూన,పొగాకు శైలజ సారథ్యంలో జీవన్ ధార జనరిక్ మందుల షాపును స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి కార్యనిర్వహణాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర ప్రముఖులు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ, జనరిక్‌లో ఔషధాలు కేవలం రూ.20శాతం నుండి 80 శాతం తక్కువకే మందులు లభ్యమవుతున్నాయనీ పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు.ప్రస్తుతం రోగుల చికిత్సకు అయ్యే వ్యయంలో 40-50% వరకుఇప్పుడున్న రోజుల్లో మన కుటుంబంలో ఎవరికైనా తీవ్రమైన అనారోగ్యం వస్తే మందులకు అధికంగా డబ్బు ఖర్చు చేయాల్సివస్తుందనీ, దీనిని నివారించే ఉద్దేశంతోనే తక్కువ ధరకు లభ్యమయ్యే జెనరిక్ ఔషధాలపై ప్రభుత్వం అవగాహన కల్పిస్తోందన్నారు. ఇవి బ్రాండెడ్ ఔషధాల కన్నా తక్కువ ధరకు లభ్యమవుతాయనీ బాగా పనిచేస్తాయని ఇలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవని తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ షాప్ నిర్వాహకురాలు జ్ఞాన ప్రసూన పొగాకు శైలజాలను ఎమ్మెల్యే అభినందించారు. అదేవిధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మెడికల్ నిర్వాహకులు శాలువాతో సత్కరించి మొక్కను బహుకరించారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది విజయ్ భాస్కర్,ఇందిర, జయమ్మ, ఆర్పీలు రాణి యాదమ్మ,స్వప్న అనిత,మాధురి భవాని హాజరయ్యారు.
అదేవిధంగా స్థానిక నాయకులు మాజీ జెడ్పిటిసి పి వెంకటరామిరెడ్డి,మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,అగ్గనూరు బసవం,చెంది తిరుపతిరెడ్డి,మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జక్కు మాధవరెడ్డి,జంగారి రవి,పుల్లారెడ్డి,ఖదీర్, ముబారక్ ఖాన్,మిత్ర బృందం పారిజాత, శారద తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నరేంద్ర మోదీ పథకాలు..
# అందిస్తాయి విజయాలు..

**మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా ముందడుగు..**

**కౌన్సిలర్ గా పోటీ చేసేవాళ్లు దరఖాస్తులు చేసుకోవచ్చు..**

**ఇక్కడ అమలు చేస్తున్న పథకాలన్నీ మోదీ అందించినవే..**

**మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ..**

**ఏబి కాంప్లెక్స్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీ**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
అమృత ద్వారా తాగునీటిని ఇచ్చాడు.. రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం తినిపిస్తున్నాడు.. ముద్ర ద్వారా చిన్న వ్యాపారులకు రుణాలు అందిస్తున్నాడు.. పల్లెల అభివృద్ధికి పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నాడు.. మొత్తం చేస్తున్నది.. మోడీ అయినప్పటికీ అప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ తామే చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు.. ఇకనైనా నిజం గుర్తించండి.. భారతీయ జనతా పార్టీని గెలిపించండి.. అంటూ మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఏబి కాంప్లెక్స్ లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ,ఎన్డీఏ ప్రభుత్వం పురపాలికలను, గ్రామాలను ఎంతగానో అభివృద్ధి చేస్తుందని గుర్తు చేశారు. రైతులకు కావలసిన అవసరాలు తీర్చడంతో పాటు రహదారుల నిర్మాణం పెద్ద ఎత్తున చేపడుతుందని అన్నారు.జాతీయ రహదారులు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకోవడానికి ఎన్డీఏ ప్రభుత్వమే కారణమని అన్నారు. ఇక్కడ తమ ప్రభుత్వం లేకపోయినా తెలంగాణ ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. దీనిని ఇంటింటికి తీసుకువెళ్లవలసిన బాధ్యత నేతలు, కార్యకర్తలపై ఉందని ఆమె స్పష్టం చేశారు.

**ఆశీస్సులు ఇవ్వండి..**

భారతీయ జనతా పార్టీ నుంచి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు షాద్ నగర్ ప్రజలు ఆశీస్సులు అందించి ఘనవిజయాన్ని ఇవ్వాలని ఎంపీడీకే అరుణ కోరారు. కౌన్సిలర్గా నిలబడాలనుకునే వ్యక్తులు ఈ నెల 16వ తేదీలోపున దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు చెప్పాలని, కాంగ్రెస్,బీఆర్ఎస్ లు ప్రజలను ఎలా మోసం చేస్తున్నాయో బయటపెట్టాలని ఆమే సూచించారు. క్షేత్రస్థాయిలో తమ పార్టీ నుంచి గెలిచిన సర్పంచులను బలవంతంగా భయపెట్టి అధికారం ఉందని అహంకారంతో కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని ఆరోపించారు.ఈసారి పురపాలికలో ఘనవిజయాన్ని అందించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.నేతలు అంతే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్ర చేయాలంటే ఏదో పుణ్యం కార్యం చేసి ఉండాలి..
## అల్మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీజ్ అలి

**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 12,**
సౌది అరేబియాలో ఉన్న మక్క, మదీనా లలో ఉమ్రా యాత్ర చేయాలంటే ఏదో పుణ్యం కార్యం చేసి ఉండాలని అల్మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీజ్ అలి అన్నారు. సౌది అరేబియాలో ఉన్న ఇస్లామిక్ మతస్తుల పవిత్ర ప్రదేశమైన మక్క, మదీనా లలో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారి బృందం సోమవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వారికి కుటుంబ సభ్యులు విడ్కోలు పలికారు.ఉమ్రా యాత్ర చేయించేందుకు అల్మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీజ్ అలి ముందుకొచ్చారు.ఈ






సందర్భంగా అయన మాట్లాడుతూ, జివితంలో ఒక్కసారైనా ఉమ్రా యాత్ర చేయాలని కోరారు. ఉమ్రా యాత్ర చేయాలంటే ఏదో పుణ్య కార్యం చేసి ఉండాలన్నారు.అల్లా ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వరిని అన్నారు. తాన ప్రతి ఒక్కరికీ మంచి సౌకర్యాలు కల్పించి యాత్రలు చేయిస్తానని తెలిపారు. ఉపవాస దీక్షలతో మక్కా,మదీనా లలో ప్రత్యేక ప్రార్థనలు చేసి 15 రోజుల పాటు అక్కడే గడుపుతామని తెలిపారు.జనవరి 15న హజ్ యాత్ర చేయాలనుకుంటే తనను సంప్రదించాలని కోరారు.

# స్వామీ వివేకానంద ఆశయాలను కొనసాగిద్దాం
## హాజిపల్లి గ్రామంలో 163వ స్వామి వివేకానంద జయంతి వేడుకలో పాల్గొన్న
## బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
స్వామీ వివేకానంద 163వ జయంతి సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో స్వామీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.స్వామి వివేకానంద విగ్రహం వద్ద విష్ణువర్ధన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.
అలాగే స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హాజీపల్లి గ్రామంలో రక్తధాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు స్వామి వివేకానంద 163 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.
అయన మాట్లాడుతూ నేటి యువతస్వామి వివేకానంధుని స్ఫూర్తిగా తీసుకొని ఆశయాలను కొనసాగించాలని అన్నారు.స్వామిజీ యువకులకు ఎప్పటికప్పుడు ప్రేరణ కలిగించి యువత సన్మార్గం వైపు నడిచేలా చేశారన్నారు.
ఆ మహనీయుడు పుట్టినరోజు కాబట్టి జాతీయ యువజన దినోత్సవంగా కేంద్రప్రభుత్వం ప్రకటించిందన్నారు.




భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప మహానుభావుడు స్వామి వివేకానంద అని అన్నారు.
రక్తధానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్నవారికి ఎంతో ఉపయోగపడి ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు.
ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమార్, ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాదర్,బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, ఇస్నాతి మహేందర్, చేగు సుధాకర్ అప్ప, కుడుముల బాల్ రాజ్, రంగన్న గౌడ్,దినేష్ రెడ్డి,ఇస్నాతి శ్రీనాథ్, వార్డు మెంబర్లు మహేందర్,విష్ణు, అనిత,వివేకానంద యూత్ అధ్యక్షులు ధరణిధర్,యూత్ సభ్యులు నవీన్, ప్రశాంత్,రాఘవేందర్, దేవేందర్,నర్సింగ్ రావు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానం భవిష్యత్ దిశ
# ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా “సమగ్ర నివేదిక రూపకల్పన”

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
?తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం అలాగే రాష్ట్ర భవిష్యత్ దిశానిర్దేశంపై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ప్రత్యేక కార్యాచరణను నివేదిక రూపకల్పన చేపట్టిందిని.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,నంగావత్ రాజేష్ నాయక్ తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షుడు,బండారు శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, శీలం విజయేందర్ కమిటి సభ్యులు విలేఖరులకు ప్రకటనలో వెల్లడించారు.
సోమవారం తెలంగాణ వివిద ఉద్యమ సంఘాల కమిటీ సభ్యులతో మరయి ఉద్యమ కారులతో కలసి వారి స్థితి




గతులు.పై సమగ్ర నివేదికను తయారు చేస్తున్నామని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమకారులుకు వారి ఆకాంక్షలు ఎంతవరకు నెరవేరాయి అనే అంశంపై సమీక్ష స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ప్రస్తుత జీవన స్థితిగతులు,వారికి అందాల్సిన ఫలాలపై దృష్టి సారించడం. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేసి, ఉద్యమకారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఒక పక్కా 'బ్లూ ప్రింట్ల ను రూపొందించడం జరుగుతుందని
తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, ఉద్యమకారులందరికీ తగిన గుర్తింపు మరియు సంక్షేమం దక్కేలా చూడటమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ప్రధాన లక్ష్యం అని త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కవితక్క గారు ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీకి అందజేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో ఉండెల్లి బాబూరావు, రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కాలనీలో ఘనంగా 163వ స్వామి వివేకానంద జయంతి వేడుక





**ప్రజావినిడి,(షాద్ నగర్):**
స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీ స్వామి వివేకానంద సేవా5 సమితి ఆధ్వర్యంలో ఘనంగా విశ్వగురు వివకానందుని విగ్రహం వద్ద కమిటీ సభ్యులు కాలనీవాసులు యువత నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా బండారి రమేష్,జగదీష్ ,బిజెపి నాయకులు అందే బాబయ్య మాజీ ఎంపీటీసీ రవి మాజీ కౌన్సిలర్ అప్పి, భూషణ్,చెట్ల వెంకటేష్,సురేష్, ప్యాట అశోక్, వంశీకృష్ణ ,మహేశ్వర్ తదితర నాయకులు, కాలనీవాసులు శుక్లవర్ధన్ రెడ్డి గణేష్ బాలయ్య మల్లేష్, కార్తీక్,రాకేష్ శివ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవ సమితి అధ్యక్షులు పట్లోళ్ల సాయి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద 163వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, వివేకానందుడి స్ఫూర్తితో ఏర్పాటై, యువతను మానవ-సేవే మాధవ సేవ గా రానున్న కాలంలో మరిన్ని సేవ కార్యక్రమాలతో సమ్మస్థ ద్వారా ముందుకు వస్తున్నట్టు తెలియ పరిచారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవ సమితి సభ్యులు పొగాకు వినయ్, రోషన్,వంశీ, అజయ్,సాయి చరణ్,చందు,శివ, వరున్,విజయ, మనోజ్ ,శరత్, తదితరులు పాల్గొన్నారు..

# షాద్ నగర్ లో కేటీఆర్ కు ఘన స్వాగతం..



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
రంగారెడ్డి జిల్లా నగర్ పట్టణ బైపాస్ కేశంపేట రోడ్డులో మహబూబ్ నగర్ వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు షాద్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆరు మండలాల నుండి పట్టణం నుండి ఇసుకేస్తే రాలనంత కార్యకర్తలు కేటీఆర్ కు ఘన స్వాగతం



పలికారు ఆ ప్రాంతమంతా జనసంద్రోహంతో మారిపోవడంతో కాన్వాయ్ నుండే కేటీఆర్ అంజన్న ఎక్కడ అంటూ దగ్గరికి తీసుకున్నారు. ఇంతలోనే కార్యకర్తలు పెద్ద ఎత్తున సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కేశంపేట మాజీ ఎంపీపీ క్యాబి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కేవలం ఒక్క చిన్న పాటి మెసేజ్ తోనే కేటీఆర్ కు స్వాగతం పలికేందుకు కార్యకర్తలు ఇంత పెద్ద ఎత్తున వస్తున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను ఎంత మేరకు మోసం చేస్తుందో అర్థమవుతుందన్నారు. ఇది బహిరంగ సభ కాదన్నారు.కేవలం కేటీఆర్కు వి స్వాగతం పలికేందుకే ఒక్క మెసేజ్ ద్వారా ఇంత పెద్ద ఎత్తున జనసందోహంతో నిండిపోయిందన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# సర్పంచుల సారధివై నడిపించు..
## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
## సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణను సన్మానించిన ఎమ్మెల్యే



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లాలో సర్పంచుల సారధిపై అందరిని నడిపించాలని ప్రభుత్వ సహాయ సహకారాలు వెన్నుదన్నుగా నిలుస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే స్వగృహంలో రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం నూతన అధ్యక్షుడు కొమ్ము



కృష్ణ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యేకు కండువా కప్పి సన్మానించారు. పూల బొకే అందజేసిన అనంతరం ఎమ్మెల్యే శంకర్ అధ్యక్షుడు కొమ్ము కృష్ణకు శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రామ స్వరాజ్యాలకు బాటిల్ వేస్తూ సర్పంచుల సారధిగా ముందుకు నడిపించాలని ఈ క్రమంలో తన సహాయ సహకారాలు ఎల్లవేళలా పుష్కలంగా అందిస్తానని తెలిపారు. సర్పంచులను రాజకీయాల్లో కతీతంగా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని గ్రామ సమస్యలలో తలెత్తుతున్న వాటిని పరిష్కరించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కొమ్ము కృష్ణ మాట్లాడుతూ తనపై గురుతరమైన బాధ్యత పెట్టినందుకు సంఘానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎల్లవేళలా తనకు ఉండాలని ఆ విధంగా ఆశీర్వదించాలని కొమ్ము కృష్ణ కోరారు. పలువురు నాయకులు కొమ్ము కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

# పండగలా దిగివచ్చాడు.. పట్టణానికి వెలిగించాడు..

**మున్సిపాలిటీలో ప్రగతి పనుల పండుగ.. -రూ. 6.49 కోట్లతో పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**వాహనాల ర్యాలీతో నాయకులు, కార్యకర్తల సంబరాలు -పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు.. - అధికార పార్టీ సంక్రాంతి సందడి..**








**ప్రజావినికిడి,(షాద్ నగర్):** సంక్రాంతి పండుగ అంటే ముగ్గులు వేయడం అత్యంత సహజం.. ప్రస్తుతం అధికార పార్టీ కూడా ముగ్గులు వేస్తుంది.. ఇది ఇంటి ముందు వేసే ముగ్గులు కాదు.. అభివృద్ధి కార్యక్రమాల కోసం వేసే ముగ్గులు.. పలు వార్డులలో సోమవారం ఈ ముగ్గుల సందడి కనిపించింది.. నేతలు ,కార్యకర్తల హడావిడి పండగ వాతావరణాన్ని తలపించింది.. పండగలా దిగివచ్చాడు.. పట్టణానికి ప్రగతి వెలుగులు అందించాడు..అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను నేతలు, కార్యకర్తలతో పాటు, వార్డు ప్రజలు కూడా ప్రశంసిస్తున్నారు. పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కదిలిన కాంగ్రెస్ దండు పలు వార్డులలో రూ. 6.49 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. ఒకసారి వాటి వివరాల్లోకి వెళితే..

## ప్రగతి వెలుగులు ఇలా..

షాద్ నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వివేకానంద జయంతిని పురస్కరించుకొని పలువార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా పట్టణంలోని పదో వార్డులో టీవీ శ్రీనివాస్ హాస్పిటల్ పరిధిలో సిసి రోడ్డు ప్రారంభోత్సవాన్ని చేపట్టారు. అదేవిధంగా 25వ వార్డులో కుంట బడి రోడ్డు ప్రారంభోత్సవాన్ని చేశారు. ఇక ఆరో వార్డులో వీ కన్వెన్షన్ హాల్ వద్ద రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇదే వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. పట్టణంలోని పటేల్ రోడ్డు లో అంతర్భాగమైన 19, 20,21వ సిసి రోడ్డులో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక రెండో వార్డులో నోబుల్ పార్కు వద్ద సిసి రోడ్డు తో పాటు అంతర్గత కాలువల పనులకు భూమి పూజ చేశారు. ఇక పట్టణంలోని కమ్యూనిటీ ఆసుపత్రిలో మెడికల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా ఆయన పాలుపంచుకున్నారు. పట్టణంలోని 14వ వార్డులో మెయిన్ రోడ్డు,సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక ఇదే వార్డులో గాంధీ బొమ్మ దగ్గర సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. పట్టణంలోని ఒకటవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయడం గమనార్హం.

## వివేకానంద సేవలు ఆదర్శం..
### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

యువతకు దిశా నిర్దేశం చేస్తూ స్వామి వివేకానంద చేసిన సేవలు ఆదర్శవంతమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఫరూక్ నగర్ వివేకానంద విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లను అందించారు. పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేయడంతో పాటు వివిధ కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొని నేతలు కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. ఆయా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నాయకగణం హాజరు కావడంతో సంక్రాంతి సందడి ముందే కనిపించింది.

ప్రతి వార్డులో ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమం చేస్తూ ఆయన ముందుకు సాగడం అభినందనలు అందుకుంటుంది.

## ఇక షాన్ దార్ షాద్ నగర్..
### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పురపాలికను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి షాన్ దార్ షాద్ నగర్ గా మారుస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి వార్డులోనూ రహదారులు, కాలువల సమస్యలు ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని క్రమ పద్ధతిలో నిధులు మంజూరు చేస్తూ అన్ని వార్డులను అభివృద్ధి వైపు నడిపించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. పార్టీలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని



వార్డులలోనూ సమస్యలు తీరుస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ సునీత,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, జమ్రుద్ ఖాన్, అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ అలీఖాన్ , ఖదీర్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# సుఖినోభవంతు ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు..

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జవహర్ నగర్ మథర్ థెరిస్సా వికలాంగుల కాలనీ లో సుఖినోభవంతు ట్రస్ట్ నుండి 50 మంది వికలాంగులకు రగ్గులు పంచడం జరిగింది. మరియు దాని తరువాత కార్యక్రమం జవహరునగర్లో సుఖినోభవంతు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలో స్థానిక మహిళలు 50 మంది మహిళలు, బాలికలు,పెద్ద సంఖ్యలో పాల్గొని సాంప్రదాయాల విలువలను ప్రతి బింభించేలా వేసిన రంగురంగుల రంగవల్లులతో



ముగ్గులు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ముఖ్యకారకులు సుఖినోభవంతు ట్రస్ట్ మెంబర్స్ సుఖినోభవంతు చైర్మన్ రత్నప్రభ ,మాధవి, భాగ్యవతి వారితోపాటు జయలక్ష్మి రఘులు ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి మహిళలను ఉత్సాహపరిచేలా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ జవవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ లు హాజరయ్యారు. ముగ్గులలోప్రతిభ కనబరిచిన విజేతలకు సుఖినోభవంతు ట్రస్ట్ వారు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కె.వెంకటేష్,మామిడి మంజుల,రవి అధిక సంఖ్యలో కాలనీ మహిళలు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

# ఉమ్రా యాత్ర చేయాలంటే ఏదో పుణ్యం కార్యం చేసి ఉండాలి

**అల్‌మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీజ్ అలి**






**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 12,**

సౌది అరేబియాలో ఉన్న మక్క, మదీనా లలో ఉమ్రా యాత్ర చేయాలంటే ఏదో పుణ్యం కార్యం చేసి ఉండాలని అల్‌మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీజ్ అలి అన్నారు. సౌది అరేబియాలో ఉన్న ఇస్లామిక్ మతస్తుల పవిత్ర ప్రదేశమైన మక్క, మదీనా లలో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారి బృందం సోమవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వారికి కుటుంబ సభ్యులు వీడ్కోలు పలికారు. ఉమ్రా యాత్ర చేయించేందుకు అల్‌మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీజ్ అలి ముందుకొచ్చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జీవితంలో ఒక్కసారైనా ఉమ్రా యాత్ర చేయాలని కోరారు. ఉమ్రా యాత్ర చేయాలంటే ఏదో పుణ్య కార్యం చేసి ఉండాలన్నారు.అల్లా ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వరిని అన్నారు. తాన ప్రతి ఒక్కరికీ మంచి సౌకర్యాలు కల్పించి యాత్రలు చేయిస్తానని తెలిపారు. ఉపవాస దీక్షలతో మక్కా,మదీనా లలో ప్రత్యేక ప్రార్థనలు చేసి 15 రోజుల పాటు అక్కడే గడుపుతామని తెలిపారు. జనవరి 15న హజ్ యాత్ర చేయాలనుకుంటే తనను సంప్రదించాలని కోరారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




**ప్రజావినికిడి, (ఎల్బీనగర్):** ఒకే ఆలోచన తీసుకోండి. ఆ ఒక్క ఆలోచననే మీ జీవితంగా చేసుకోండి దాని గురించే ఆలోచించండి,దాని గురించే కలలు కనండి, ఆ ఆలోచనతోనే జీవించండి.మెదడు, కండరాలు,నరాలు, మీ శరీరంలోని ప్రతి భాగం ఆ ఆలోచనతో నిండి ఉండనివ్వండి ప్రతి ఇతర ఆలోచనను వదిలివేయండి.ఇదే విజయానికి మార్గం. స్వామి వివేకానంద సోమవారం రోజు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ స్వామి వివేకానంద విగ్రహం వద్ద స్వామి వివేకానంద క్రాంతి సాంగ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 3కె రన్ ( యువత కోసం పరుగు – దేశం కోసం పరుగు ) కార్యక్రమానికి బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్,రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు పాల్గొని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో అత్యంత గొప్ప సాధువు, తత్వవేత్త స్వామి వివేకానంద,ఒక వక్తగా ఉన్నారు.భారతదేశం యొక్క ఆధ్యాత్మికత–ఆధారిత సంస్కృతి బలమైన చరిత్రపై వారి ప్రసిద్ధ ప్రసంగం అమెరికన్ల నుండి, ముఖ్యంగా మేధావి వర్గం నుండి ప్రశంసలను అందుకుంది. వివేకానంద బలమైన వ్యక్తిత్వం సైన్స్ వేదాంతాలలో అపారమైన జ్ఞానం మానవ జంతు జీవితం పట్ల సానుభూతి,శాంతి మరియు మానవత్వం యొక్క జ్యోతిగా ,వివేకానంద నిజమైన కర్మయోగి .ఈ దేశ యువతపై పూర్తి విశ్వాసం కలిగి ఉన్నారు.యువత తమ కృషి, అంకితభావం .. ఆధ్యాత్మిక బలం ద్వారా భారతదేశ విధిని మార్చగలరని ఆయన దృఢంగా విశ్వసించారు. యువతకు ఆయన సందేశం ఏమిటంటే, నాకు ఇనుప కండరాలు ..ఉక్కు నరాలు ఉండాలనుకుంటున్నాను,దాని లోపల పిడుగులు చేసే అదే మనస్సు ఉంటుంది. ఇలాంటి సందేశాల ద్వారా యువతలో ప్రాథమిక విలువలు నింపేందుకు ప్రయత్నించారు అని అన్నారు.

## పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు వినతి పత్రం అందజేసిన లింగారం సాయికుమార్

### బూర్గుల గ్రామానికి హైమాక్స్ లైట్ మంజూరు చెయ్యాలని వినతి పత్రం

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గ పరిధి ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి పాలమూరు ఎంపీ శ్రీమతి డి.కె అరుణమ్మ నిధుల ద్వారా హైమాక్స్ లైట్ మంజూరు చెయ్యాలని కోరడం జరిగింది. వినతి పత్రంపై సానుకూలంగా స్పందించిన ఎంపీ అతితొందరలో లైట్స్ వచ్చేలా కృషి చేస్తానని మాట ఇచ్చారు ఈ సందర్భంగా ఎంపీకి బూర్గుల గ్రామస్తుల తరఫున ధన్యవాదాలు తెలిపినట్లు లింగారం సాయి కుమార్ గౌడ్ తెలిపారు.



# స్వామి వివేకానంద 163వ జయంతి..

**యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానందుడు..**

**నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..**



**ప్రజావినికిడి,(నాగోల్):** సోమవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో స్ఫూర్తిప్రదాత, యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద 163వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, స్వామి వివేకానందుని బోధనలు యువతలో దేశభక్తిని పెంపొందించడమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బోధనలను జీవితంలో ఆచరించాలని సూచించారు. యువతకు పిలుపునిస్తూ, భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ భావి భారత నిర్మాతలుగా యువత ముందుకు సాగాలని కోరారు. "లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి" అనే స్వామి వివేకానందుని సూక్తిని ఆదర్శంగా తీసుకొని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన రాయికల్ శ్రీనివాస్

**గ్రామీణ ప్రాంత క్రీడాలకు చేయూతనందించాలని కోరిన మండల సర్పంచ్ ల సంఘం ప్రతినిధులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్‌తో పాటు, ఏలికట్ట సర్పంచ్ వాకిటి నవకిరణి బుడ్డ నర్సింహ ముదిరాజ్, దేవునిపల్లి సర్పంచ్ కుర్వ లలిత మల్లేష్, చేగురు సర్పంచ్ మంకల శ్రీశైలం ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్ ముదిరాజ్, నర్సింహ ముదిరాజ్ తదితరులు క్రీడా శాఖ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామీణ యువతకు క్రీడా రంగంలో అవకాశాలు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ స్థాయిలో క్రీడా మైదానాల అభివృద్ధి, యువతకు శిక్షణా కేంద్రాల ఏర్పాటు, క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే విధానాలు అమలు చేయాలని వారు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వసతులు, మార్గనిర్దేశం లేక వెనుకబడుతున్నారని పేర్కొంటూ, పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు.

దీనిపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందిస్తూ, గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని తెలిపారు. క్రీడల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# కృష్ణా, గోదావరి జలాలు ఆంధ్రాకు తాకట్టు

**బీజేపీ కనుసన్నల్లో దుర్మార్గం అంతా సాగుతోంది**

**-మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శలు**

హైదరాబాద్, **జనవరి 12, ప్రజావినికిడి**



కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ నాయకులు కేవలం పదవుల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నరని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న పోలవరం-నల్లమల సాగర్‌పై తెలంగాణ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందని, ఆ బలహీనమైన పిటిషన్ చెల్లదని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని జగదీష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కనుసన్నల్లో ఈ దుర్మార్గం అంతా జరుగుతున్నదని తెలిపారు. హంగు ఆర్భాటంతో సుప్రీంకోర్టుకు వెళ్లిన తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. బయటకు వచ్చిన తర్వాత మొహం చూపించకుండా వెళ్ళిపోయాడని అన్నారు. సుప్రీంకోర్టులో విచారణ అర్హత లేని పిటిషన్ వేసినప్పుడే వీళ్లకు తెలంగాణ ప్రయోజనాలపట్ల సోయి లేదనే విషయం తేలిపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు వాటాల పంచాయతీ, ఢిల్లీకి మూటలు పంపించడమే సరిపోతుందని అన్నారు. రాష్ట్ర సర్కారులోని ఏ శాఖలో ఏం జరుగుతుందో మంత్రులకే తెలియడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దొంగల చేతిలో ఉన్నదని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎ÷-లాట్ల దందా తప్ప మరొకటి తెలియదని విమర్శించారు.

# సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

**పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లీయర్**

**అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం**

**మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ**

హైదరాబాద్, **జనవరి 12, ప్రజావినికిడి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంపై హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ



ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్ ÷ల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు. బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడించారు.

# విదేశీ ఉద్యోగాల పేరుతో యువతకు గాలం

**సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి -అప్రమత్తంగా ఉండాలని సిఐడి హెచ్చరికలు**

అమరావతి **జనవరి 12, ప్రజావినికిడి:** విదేశీ ఉద్యోగ ఆఫర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రిక్రూట్‌మెంట్ ఏజెంట్లను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని సిఐడి పేర్కొంది. మంగళగిరి సిఐడి ప్రధాన కార్యాలయంలో సిఐడి ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణా సోమవారం మీడియాతో మాట్లాడారు. విదేశాల్లో ఉద్యోగాలతోపాటు భారీ వేతనాలు ఇప్పిస్తామంటూ కొందరు సైబర్ నేరస్తులు యువతను మోసం చేస్తున్నారన్నారు. మయన్మార్, మలేషియా, బ్యాంకాక్, థాయిలాండ్ వంటి దేశాలకు ఉద్యోగాల పేరుతో తీసుకెళ్లి హింసిస్తున్నారన్నారు. ముఠాలన్నీ ఆర్గనైజ్డ్ క్రైమ్‌ను సిండికేట్‌గా నడుపుతున్నారన్నారు. కేంద్ర విదేశాంగశాఖ సమన్వయంతో 22 మంది



బాధితులను రెస్క్యూ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కొందరు ఏజెంట్లుగా మారి సైబర్ నేరగాళ్లకు వీళ్లని అప్పగిస్తున్నారని, విదేశాల్లో ఉద్యోగాల పేరుతో తీసుకెళ్లిన వారిని డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల కోసం ఉపయోగిస్తున్నారన్నారు. మూడు దేశాల నుంచి మన దేశస్తులు 1,586 మందిని తీసుకురాగా, అందులో మన రాష్ట్రానికి చెందిన వారు 122 మంది ఉన్నారని తెలిపారు. ఎవరైనా బాధితులుంటే నిర్భయంగా పోలీసులకు, లేదా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలకు వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. తమకు విమాన టిక్కెట్లు, వసతి కల్పిస్తామని చెప్పి నిర్మానుష్య ప్రాంతాల్లోకి తీసుకెళ్లి బంధించారని, జీతాలు కూడా ఇవ్వకుండా చిత్ర హింసలకు గురిచేశారని వాపోయారు.

# అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

**ఎరువుల ఇవ్వలేని వాడు...ఏం ఉద్దరిస్తాడు -గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం -ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు**



మహబూబ్‌నగర్, **జనవరి 12, ప్రజావినికిడి** అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింద్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం.



అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింద్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ÷÷-లవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

# కథ చిన్నదే అయినా..కథనం అద్భుతం

## ప్రేక్షకులను సరదా పట్టించిన మనశంకర వరప్రసాద్

సాధారణంగా చిరంజీవి సినిమా అంటే .ఓష్...దానికి తోడు ప్రత్యేక పాత్రలో వెంకటేశ్ తోడయ్యాడు. ఇంకేముందీ.. అంచనాలు అంబరాన్ని తాకాయి. విడుదలైన ప్రచార చిత్రాలన్నీ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఇక హిట్ మిషిన్ అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకుడు కావడంతో విజయం తథ్యం అని జనాలంతా ఫిక్సయిపోయారు. ఇంతటి పాజిటివ్ వాతావరణం మధ్య ఎట్టకేలకు సోమవారం 'మన శంకర వరప్రసాద్‌గారు' సంక్రాంతికి వచ్చేశారు. కథలోకి వెళితే... కేంద్రమంత్రి శర్మ(శరత్ సక్సేనా)కు 'నిన్ను చంపేస్తున్నాం' అంటూ ఓ హంతకుల గ్యాంగ్ నుంచి బెదిరింపు కాల్ రావడం.. ఆయన దగ్గర పనిచేస్తున్న నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్‌వరప్రసాద్(చిరంజీవి) ఆ గ్యాంగ్‌ని తుదముట్టించడంతో కథ మొదలవుతుంది. శంకర్‌వరప్రసాద్‌ని శర్మ తన కుటుంబ సభ్యుడిగా చూసుకుంటూ ఉంటాడు. ఎప్పుడూ సరదాగా ఉండే శంకరప్రసాద్ మనసులో ఏదో బాధ ఉన్నదని గ్రహించిన శర్మ.. ఓ రోజు శంకరప్రసాద్‌ని కారణం అడగుతాడు. భార్యతో విడిపోవడం.. కన్నబిడ్డలకు దూరం కావడం.. ఇవే శంకర వరప్రసాద్ బాధకు కారణాలని శర్మకు అర్థమవుతుంది. అందుకే ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుకుంటున్న పిల్లల్ని కలుసుకునే ఏర్పాటు చేస్తాడు శర్మ. ఆ స్కూల్‌లో పీఈటీగా జాయిన్ అయిన శంకర వరప్రసాద్.. తన పిల్లలకు ఎలా చేరువయ్యాడు? అసలు శంకరప్రసాద్ భార్యతో విడిపోవడానికి కారణం ఏంటి? చివరకు ఆ కుటుంబం ఎలా కలిసింది? అనే ప్రశ్నలకు సమాధానమే మిగతా కథకథగా చెప్పుకుంటే పెద్దగా కథేం కాదు. కానీ ఉన్న కథను క్యూట్‌గా.. ఎక్కడా అనవసరపు పాత్రలు కానీ, సన్నివేశాలు



కానీ లేకుండా అర్థవంతంగా నడిపాడు దర్శకుడు అనిల్ రావిపూడి. సాధారణంగా ఇలాంటి కథలకు లాజిక్కులు వెతక్కూడదు. ఈ సినిమాలో కూడా కొన్ని లాజిక్ లేని విషయాలున్నా అవి ఆడియన్స్‌ని అంతగా ఇబ్బంది పెట్టవ్. అపార్థం చేసుకొని విడిపోయిన భార్యకు తానేంటో అర్థం కావాలని తపించే భర్త కథ ఇది. దూరమైన బిడ్డలను అక్కున చేర్చుకోవాలని తహతహలాగే ఓ తండ్రి కథ ఇది. ఈ కథ చుట్టూ వినోదాన్ని మేళవించి జనరంజకంగా మలిచాడు దర్శకుడు అనిల్ రావిపూడి. ప్రధాన పాత్రల మధ్య ఏర్పాడే ఆయా పరిస్థితుల నుంచి పుట్టే కామెడీనే ఈ సినిమాలో ఆద్యంతం కనిపిస్తుంది. సిట్యువేషనల్ కామెడీ కావడంతో సినిమా ఎక్కడా విసుగు రాలేదు. ప్రథమార్ధం పాత్రల పరిచయాలు, హీరోహీరోయిన్లు కలవడం, విడిపోవడం, దానికి సంబంధించిన పరిస్థితుల నేపథ్యంలో సాగింది. సమస్యలు సీరియస్‌వే అయినా.. చెప్పడం మాత్రం వినోదంగా చెప్పాడు. ఈ కథలో విలన్ పాత్ర గురించి ప్రత్యేకించి చెప్పాలి. చిరంజీవి సినిమాల్లో విలన్ అంటే అత్యంత శక్తిమంతుడిగా, ప్రమాదకారిగా కనిపిస్తాడు. కానీ ఈ సినిమాలో ప్రధాన విలన్ ఓ కామన్ మ్యాన్ కావడం విశేషం. అతను విలన్‌గా మారే పరిస్థితులు కూడా లాజికల్‌గానే అనిపిస్తాయి. అసలు విలన్ కామన్ మ్యాన్ అవ్వడం వల్లే ఈ కథలో ఆసక్తి ఇంకాస్త పెరిగిందనాలి. ద్వితీయార్ధం కొంతభాగం కాస్త సీరియస్ వేలో సాగినా.. చివరి 20 నిమిషాలు వెంకటేశ్ ఎంట్రీతో సినిమా మళ్లీ వినోదంవైపు టర్న్ తీసుకున్నది. వెంకీగౌడాగా తెరపై వెంకటేశ్ చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఓ విధంగా ఆయన ఉన్నంతవరకూ తెరపై అందర్నీ డామినేట్ చేశారు. తెరపై చిరంజీవి, వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో సందడి చేయడం.. అభిమానులకే కాదు, సగటు ప్రేక్షకుడికి కూడా కన్నుల పండుగ అనిపించింది. శంకరవరప్రసాద్‌గా చిరంజీవి అభినయం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటి పాత్రలు ఆయన కేక్‌వాక్. ఎప్పటిలాగే తనదైన యాక్షన్, కామెడీ, ఎమోషన్స్‌తో ఆడియన్స్‌ని అలరించారు చిరంజీవి. సరదాగా ఉన్నప్పుడు 'చంటాబ్బాయి'ని గుర్తు చేస్తూ.. అవసరమైనప్పుడు రౌడీ అల్లుడ్నీ, ఘరనామొగుడ్నీ యాదికి తెస్తూ.. పాటల్లో 'కొండవీటి దొంగ'ను.. యాక్షన్‌లో 'గ్యాంగ్ లీడర్'ని గుర్తు చేస్తూ వింటేజ్ మెగాస్టార్ తెరపై సాక్షాత్కరించారని చెప్పక తప్పదు. ఇక ఇందులో చిరంజీవికి సమానమైన పాత్ర నయనతారది. ఆ పాత్రలో ఉండే దర్పం, అభిజాత్యాన్ని అద్భుతంగా పలికించింది నయనతార. ఆమె చేయడం వల్ల ఆ పాత్రకు నిండుదనం వచ్చిందని చెప్పొచ్చు. ఇక సచిన్ ఖేడేకర్‌ది ఇందులో కీలకమైన పాత్ర. ఎప్పటిలాగే తనదైన అభినయంతో ఆయన ఆకట్టుకున్నారు. మిగతా నటీనటులంతా తమదైన పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఇక చివరిగా వెంకటేశ్ చివరి 20 నిమిషాలు ఆయన సినిమాలో కనిపిస్తారు. అప్పటివరకూ ఓ స్థాయిలో నడిచిన సినిమాను తన రాకతో పరుగులు పెట్టించాడు వెంకటేశ్. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ నిజంగా సూపర్బ్. చిరంజీవి, వెంకటేశ్ పాత్రల్నీ ఆయన ట్యాకిల్ చేసిన తీరు మాత్రం నిజంగా అభినందనీయం. ఇక ఈ సినిమా ప్రధాన బలాల్లో భీమ్స్ సంగీతం ఒకటి. ప్రతి పాటా జనాలకు నచ్చింది. నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకునేలా ఉంది. సమొత్తంగా ఆద్యంతం తనదైన కామెడీతో గిలిగింతలు పెడుతూ.. అక్కడక్కడ ఎమోషన్స్‌తో మనసుల్ని గిల్లుతూ, అవసరమైన చోటా మెగాస్టార్ గ్రేస్‌ని నేటి తరానికి పరిచయం చేస్తూ, అభిమానులకు వింటేజ్ మెగాస్టార్‌ని గుర్తు చేస్తూ.. అద్భుతంగా సినిమాను మలిచాడు దర్శకుడు అనిల్ రావిపూడి.



## నిఖిల్ స్వయంభుపై పెరుగుతున్న అంచనాలు

విడుదలకు సిద్ధంగా ఉన్న పాన్ ఇండియా చిత్రాలో 'స్వయంభు' ఒకటి. యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ నటిస్తున్న ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా,సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఠాగూర్ మధు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫిబ్రవరి 13, 2026న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అయితే తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతుంది.పిరియాడికల్ మైథలాజికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇంటర్వల్ సీక్వెన్స్ హైలైట్ కాబోతోందట. ఈ సీన్‌లో నిఖిల్ ఇతర ప్రధాన పాత్రల మధ్య వచ్చే యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్ గా, రా గా ఉంటాయని సమాచారం. ముఖ్యంగా ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో నిఖిల్ గెటప్, యుద్ధ సన్నివేశాల సెటప్ ప్రేక్షకులను థ్రిల్ కి గురిచేస్తాయని ఇన్సైడ్ టాక్. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ ఈ సీన్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లనున్నాయట. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఈ లేటెస్ట్ యాక్షన్ అప్‌డేట్ నిఖిల్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.

-------------

## సంక్రాంతికి రొమాంటిక్ టచ్ ఇస్తున్న రవితేజ!




రవితేజ తన సినిమాల విషయంలో ఎంత మాత్రం గ్యాప్ రానీయడు. అనుకోకుండా ఒక్కోసారి లెక్క తప్పడం వలన, ప్రాజెక్టులు ఆలస్యమవుతూ ఉంటాయే తప్ప, తానుగా ఆలస్యం చేయడమనేది తనకి ఎంతమాత్రం అలవాటు లేని పని. నాన్చడం ఆయనకి ఎంత మాత్రం ఇష్టం ఉండదు. అందువల్లనే ఆయన నుంచి చకచకా సినిమాలు వచ్చేస్తూ ఉంటాయి. అలా ఈ సంక్రాంతికి వస్తున్న సినిమానే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా, ఈ నెల 13వ తేదీన విడుదల కానుంది. రవితేజ కథనాయకుడిగా నటించిన ఈ సినిమాలో, కథనాయికలుగా ఆషికా రంగనాథ్ – డింపుల్ హయతి అలరించనున్నారు. ఈ ఇద్దరితో కలిసి రవితేజ చేసే రొమాన్స్, ఫ్యామిలీ ఆడియన్స్ కి నచ్చేలా కామెడీ టచ్ తో నడుస్తుందని అంటున్నారు. డింపుల్ కి ఉన్న హాట్ ఇమేజ్ .. ఆషికకి గల ఫాలోయింగ్ ఈ సినిమాకి ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ ల ద్వారా మంచి మార్కులు కొట్టేసిన కిశోర్ తిరుమల ఈ సినిమాకి దర్శకత్వం వహించడం విశేషం. 'నా సామిరంగ' సినిమాలో నాగార్జున సరసన గ్లామర్ పరంగా సందడి చేసిన ఆషికా రంగనాథ్ ఆ తరువాత చేసిన సినిమా ఇది. భార్యకీ .. ప్రియురాలికి మధ్యలో నలిగిపోయే పాత్రలో రవితేజ నటన, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందని అంటున్నారు. సంక్రాంతి సినిమా నుంచి ప్రేక్షకులు కోరుకునే అన్ని రకాల అంశాలు ఈ సినిమాలో ఉంటాయని చెబుతున్నారు. చూడాలి మరి ఈ సంక్రాంతి బరిలో ఈ సినిమా ఏ స్థాయిలో సందడి చేస్తుందో.




## ఆ పాత్రకు ఒక మొండితనం ఉంది...

### : శోభిత ధూళిపాళ్ల

ప్రముఖ నటి శోభితా ధూళిపాళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా క్రైమ్ సస్పెన్స్ డ్రామా 'చీకటిలో'. ఈ చిత్రంలో ఆమె సంధ్య అనే పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా త్వరలో అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానున్న నేపథ్యంలో, శోభిత తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సంధ్య పాత్రలో నటించడం ఒక అద్భుతమైన అనుభవం అని ఆమె పేర్కొన్నారు.తన పాత్ర గురించి వివరిస్తూ, "ఆమె ఒక ముక్కుసూటి అమ్మాయి. స్వతంత్రంగా ఆలోచిస్తుంది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తన నమ్మకాలకు కట్టుబడి ఉంటుంది. ఆమె నిర్ణయాల వెనుక ఒక ప్రత్యేకమైన మొండితనం, దానికి ఒక చరిత్ర కూడా ఉంది" అని శోభిత తెలిపారు. హైదరాబాద్ వీధులు, ఇతర తెలుగు ప్రాంతాల సాంస్కృతిక నేపథ్యం ఉన్న పాత్ర కావడం వల్ల, అందులో సులభంగా ఒదిగిపోగలిగానని ఆమె చెప్పారు."ప్రైమ్ ఒరిజినల్ ప్రాజెక్ట్‌లో భాగం కావడం ఎంతో ప్రత్యేకమైనది. 'మేడ్ ఇన్ హెవెన్న నుంచి 'చీకటిలో' వరకు నా ప్రయాణం స్ఫూర్తిదాయకంగా సాగింది. జనవరి 23న ప్రైమ్ వీడియోలో సినిమా విడుదలయ్యాక, సంధ్యగా నాలోని మరో కోణాన్ని ప్రేక్షకులు చూస్తారు" అని శోభిత ఆశాభావం వ్యక్తం చేశారు.హైదరాబాద్ నేపథ్యంలో సాగే ఈ కథలో, నిజాలను వెలికితీసే క్రమంలో సంధ్య అనే ట్రూ క్రైమ్ పాడ్‌కాస్టర్ నగరంలోని కొన్ని చీకటి రహస్యాలను ఎలా ఎదుర్కొందనేది చూపిస్తారు. ఈ చిత్రంలో విశ్వదేవ్ రాచకొండ హీరోగా నటించగా, చైతన్య విశాలాక్షి, ఈషా చావ్లా, ఝాన్సీ, ఆమని, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషించారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన ఈ థ్రిల్లర్‌ను సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డి. సురేష్ బాబు నిర్మించారు. ఈ చిత్రం జనవరి 23 నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.

## సుప్రీంను ఆశ్రయించిన జననాయగన్



'జన నాయగన్'కు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'జన నాయగన్' టీమ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టాలని కోరుతూ నేడు పిటిషన్ వేసింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డును మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పుడీ స్టే పై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## రాజాసాబ్ మూడ్రోజుల వసూళ్ళు 183 కోట్ల గ్రాస్

మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన 'ది రాజాసాబ్' సినిమా సోషియో ఫాంటసీ డ్రామాగా రూపొందింది. మైండ్ గేమ్ ఛాలెంజింగ్‌గా వచ్చిన ఈ సినిమా ప్రస్తుతం థియేటర్లో సందడి చేస్తోంది. నైజాం ప్రీమియర్స్ పరంగా కాస్త దెబ్బ పడిన ఓవరాల్ మాత్రం సాలిడ్ స్టార్టప్ అందుకుంది రాజాసాబ్. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ. 112 కోట్లు గ్రాస్ వసూలు చేసింది. దీంతో.. ప్రభాస్ కెరీర్లో వంద కోట్ల ఓపెనింగ్స్ రాబట్టిన 6వ సినిమాగా రాజాసాబ్ రికార్డ్ నమోదు చేసింది. మిక్స్ టాక్ వచ్చిన సరే ఎక్కడా తగ్గకుండా దూసుకెళ్తున్నాడు రాజాసాబ్. ఇక ఈ సినిమా ఫస్ట్ వీక్ రన్ ఫినిష్ చేసుకుంది. రిలీజ్ అయిన మూడు రోజులకు గాను రూ. 183 కోట్ల గ్రాస్ రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక నేటి నుండి వరుస సెలవలు కావడంతో బుకింగ్స్ లో జోరు చూపిస్తూ ఈ రోజు ముగిసేనాటికి రూ. 200 కోట్ల మార్క్ అందుకుంటుందనీ ట్రేడ్ అంచనా వేస్తుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613